# Govt. Degree College, PUTTUR

# NCC Activities– 2017-18

## Government Degree College, Puttur

**Circular**

Date: 20/06/2017

All the NCC Cadets are instructed to attend International Yoga Day Programme on 21/06/2019 at 8.30 AM at College Open Auditorium with PT dress without fail as per the instruction of the NSS officials. The cadets will get the Participation certificates.

A.Bangaru Babu

NCC - CTO

International Yoga Day
21-06-2017

International Yoga Day was celebrated on 21/06/2019 in the College open auditorium. NCC cadets, Students, Prinicipal, Teaching and Non-teaching staff are participated in the College. During this programmme NCC cadets are performed various Yoga Asanas such as Surya Namaskaras, Parvathasana, Vajrasan etc.

**Photos of International Yoga Day Celebrations**









Govt. Degree College, PUTTUR
International Yoga Day
22-06-2017

గురువారం 22 జూన్ 2017


నగరి

## విద్యా కేంద్రంగా నియోజకవర్గం అభివృద్ధి

**వడమాలపేట, న్యూస్‌టుడే:** నగరి నియోజక విద్యాభివృద్ధికి తాను ఎంతగానో కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని కాయం ఎస్టీకాలని, కాయంపేట అంగన్‌వాడీ భవనాలను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు వేల కోట్లు రూపాయిలు ఖర్చు చేస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేపట్టాలన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగ్‌లు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో పద్మజ, ఎంపీడీవో శ్రీలక్ష్మి, సర్పంచి వెంకటసుబ్బయ్య, సుబ్రమణ్యంరాజు, జానా వెంకటయ్య, ధనంజేయులునాయుడు, ఉమాపతిరావు, రవిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మునికృష్ణయ్య పాల్గొన్నారు.



శేషసాయి పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు



పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న అధ్యాపకులు



జ్ఞానజ్యోతి విద్యామందిర్‌లో

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**పుత్తూరు, న్యూస్‌టుడే:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చింది దేశ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాచపాళెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో డీఎన్ వెంకటేశులు ఆధ్వర్యంలో, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్, పీడీ సుధాకర్ ఆధ్వర్యంలో, శేషాచల, శ్రీవిద్య, జ్ఞానజ్యోతి విద్యామందిర్, వివేకానంద పాఠశాల, వేదవ్యాస విద్యానికేతన్, హిమజ విద్యా సంస్థల్లో యోగా సనాలు వేశారు. ఈ కార్యక్రమంలో రాచపాళెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రాజు, పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, ఎంపీపీ గంజి మాధవయ్య, డీవైఈవో పంకజాక్షి, ఎంఈవో తిరుమలరాజు, పాఠశాలల కరస్పాండెంట్లు ఉమామహేశ్వర్, ప్రకాష్, హరినాథ్‌రెడ్డి, బాలసరస్వతి, సురేంద్రరాజు, నిషిధరాజు, సదాశివం, యోగా గురువులు సుబ్రమణ్యం, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజయపురం, న్యూస్‌టుడే:** ఆరోగ్యానికి యోగా రక్ష అని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిలకం రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ విద్యాశాఖాధికారి, మండల భాజపా అధ్యక్షులు కైలాసం యోగాలో మెళకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు నారపరాజు, ఎంపీపీ భర్త వేణుగోపాల్‌నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు చంద్రమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎస్‌బీఆర్‌పురం(వడమాలపేట), న్యూస్‌టుడే:** యోగా ద్వారా శరీరం ఉత్తేజిత మవుతుందని వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమలరాజు అన్నారు. బుధవారం ఎస్‌బీఆర్ పురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

**నగరి, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరిలో విద్యాలయాలు, కళాశాలల్లో బుధవారం యోగా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. రాజేంద్రనాయుడు, వైస్‌ప్రిన్సిపల్ డా. అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి పి.ఎస్.రావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఏకాంబరకుప్పం జిల్లా పరిషత్ పాఠశాలలో, పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో, మాంగాడు ప్రాథమిక పాఠశాలలో, హిక్స్ పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పుత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రామీణ మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం అంత-

Govt. Degree College, PUTTUR

International Yoga Day

21-06-2017

## యోగాతో భరోసా..



మానవాళి శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు మన పూర్వీకులు అందించిన దివ్య ఔషధం యోగా. ఇన్నాళ్లు మరుగున పడిన యోగాను భారత ప్రధాని నరేంద్రమోదీ చొరవతో పండుగలా జరుపుకుంటున్నాం. విద్యార్థులు యోగా సాధన ద్వారా జ్ఞాపకశక్తి, ఉత్సాహం పెరిగి వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తారు. ప్రతి ఒక్కరూ యోగా సాధనను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. **- డాక్టర్ విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు**

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చెయండి

**పుత్తూరు:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు కళాశాల ఆవరణలో నిర్వహించే యోగాలో డిగ్రీ, ఇంటర్, హైస్కూల్ విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

21/6/2017

# Govt. Degree College, PUTTUR

## International Day Against Drug abuse & Illicit Trafficking

## 24-06-2017




GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
2KM RUN IN VIEW OF
INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE
& ILLICIT TRAFFICKING
26TH JUNE 2017
DATE: 24-06-2017


Cocaine
Morphine
GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
EXHIBITION IN VIEW OF
TERNATIONAL DAY AGAINST DRUG ABU
& ILLICIT TRAFFICKING
26TH JUNE 2017
DATE: 23-06-2017
DEGREE COLLEGE


GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
EXHIBITION IN VIEW OF
& ILLICIT TRAFFICKING
26TH JUNE 2017
DATE: 23-06-2017


GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
2KM RUN IN VIEW OF
INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE
& ILLICIT TRAFFICKING
26th JUNE 2017
VENUE: PUTTURU
DATE: 24-06-2017


GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
Shri. K.S. jawahar garu
2KM RUN IN VIEW OF
INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE


GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
Shri. K.S. jawahar garu
2KM RUN IN VIEW OF
INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE
& ILLICIT TRAFFICKING
26TH JUNE 2017
VENUE: PUTTURU
DATE: 24-06-2017


GOVERNMENT OF ANDHRA PRADESH
PROHIBITION & EXCISE STATION, PUTTUR
2KM RUN
IN VIEW OF
INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE
& ILLICIT TRAFFICKING
26TH JUNE 2017
VENUE:
PUTTURU
DATE:
24-06-2017

# Govt. Degree College, PUTTUR

## International Day Against Drug abuse & Illicit Trafficking

23-06-2017

ఈనాడు

## యువత మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం బలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** యువత మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం బలి అవుతుందని పుత్తూరు ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు ఆకర్షితులైతున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. యువత ఒక్కసారి అలవాటు పడితే ఇక దాన్ని నుంచి బయటపడడం కష్టమన్నారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్, పీడీ సుధాకర్, అధ్యాపకులు శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



నిషేధిత ఉత్ప్రేరకాల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్

సాక్షి

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి



విద్యార్థులకు వివరిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

పుత్తూరు: మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ సహదేవ సూచించారు. స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వల్ల కేంద్రనాడీ వ్యవస్థ నిస్తేజమయ్యే ప్రమాదం ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలను కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా, పదేళ్ల జైలు శిక్ష తప్పదన్నారు. అనంతరం విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# Govt. Degree College, PUTTUR

International Day Against Drug abuse & Illicit Trafficking

24-06-2017

## వ్యాయామంతో వ్యసనాలకు దూరం



విజేతలకు బహుమతుల ప్రదానం

పుత్తూరు: విద్యార్థులు, యువత విధిగా వ్యాయామం చేయడం ద్వారా వ్యసనాలకు దూరం కావచ్చని ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరుగు పందెం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పరుగుపందెం పోటీలను ప్రారంభించారు. బాలుర విభాగంలో విజేతలుగా నిలిచిన వి.కుమరేషన్, దినేష్, బాలికల విభాగంలో లావణ్య, ప్రసన్నలకు షీల్డులను ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ అందించారు. కార్యక్రమంలో పీడీ సుధాకర్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాక్షి



బహుమతి స్వీకరిస్తున్న విద్యార్థిని లావణ్య

## మంచి నడవడికను అలవాటు చేసుకోవాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పుత్తూరు డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గుట్కా, పాన్, సారా జోలికి వెళ్లరాదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 2 కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన లావణ్య, కుమరేషన్, ద్వితీయ స్థానంలో నిలిచిన ప్రసన్న, దినేష్‌లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పుత్తూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్, పుత్తూరు డిగ్రీ కళాశాల అధ్యాపకులు నాగరాజారెడ్డి, శ్రీకాంత్, పీడీ సుధాకర్, ఎన్‌సీసీ విద్యార్థులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు

Govt. Degree College, PUTTUR

# Vanam - Manam

01-07-2017





# Govt. Degree College, PUTTUR

Chittoor District Police Traffic Rules Awareness Programme

07-08-2017



# **Circular**

Date: 14/08/2017

All the Cadets are instructed to attend Independence Day celebrations tomorrow with proper uniform at college at 7:30 AM sharp.

A.Bangaru Babu

NCC - CTO

# Govt. Degree College, PUTTUR

71st Independence Day Celebrations

15-08-2017






12

# Govt. Degree College, PUTTUR

71st Independence Day Celebrations

16-08-2017

సీఐ కార్యాలయంలో సీఐ సాయినాథ్, సబ్‌ఇన్స్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎస్.ఐ హనుమంతప్ప, విద్యుత్తు డీఈ కార్యాలయంలో డీఈ సురేంద్రనాయుడు, ఏడీఈ కార్యాలయంలో ఏడీఈ వెంకటరమణ, వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయంలో ఏవో అజిత, ఎక్సైజ్, వెలుగు, ఉపాధిహామీ, ఐసీడీఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, సబ్‌రిజిస్ట్రార్, సబ్‌ట్రెజరరీ తదితర కార్యాలయాల్లో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రవేటుడిగ్రీ, ప్రవేటు జూనియర్ కళాశాలల్లోను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్ఞానజ్యోతి విద్యామందిర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రకాష్‌రాజు, ప్రిన్సిపల్ హరినాథ్ రెడ్డి, వివేకానంద పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ సదాశివం, వేదవ్యాస విద్యానికేతన్‌లో ఆ పాఠశాల కరస్పాండెంట్ బాలసరస్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీవెంకటేశ్వర ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో విశ్రాంత జడ్జీ దొర

ఈనాడు, 16.08.2017

# Government Degree College, Puttur

## **Circular**

Date: 16/08/2017

All the first year students are here by informed that, NCC enrolment (Selection) will be conducted on 19/08/2017 at college ground. Interested students may enroll their names at NCC office on or before 22/08/2017. This year 29 (A) Bn., has given permission to NCC Women students enrollment (SW).

A.Bangaru Babu

NCC - CTO

# Enrolment of NCC Cadets for the year 2017-18

## 22/08/2017

## Photos















# Govt. Degree College, PUTTUR

## Free Medical Camp Blood Grouping, Dental, Eye and Gynaec, Problems

(07-09-2017)






20

Govt. Degree College, PUTTUR

# Free Medical Camp Blood Grouping, Dental, Eye and eynaec, Problems

08-09-2017

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

**పుత్తూరు, సెప్టెంబర్ 7, (కెఎన్ఎన్)** విద్యార్థులు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగి వున్నప్పుడూ విద్యార్జన సక్రమంగా చేయగలరని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ తెలిపారు. గురువారం కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జరుపుతామని దీని వలన విద్యార్థులు ఆరోగ్య వైద్య సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించుకోవడానికి సాధ్యపడుతుందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం కళాశాల వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో గుడ్ షెపర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ హెన్రీ భాస్కర్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఇందులో దంత వైద్యులు లావణ్య, కుమార్ రెడ్డి, ఆప్తమాలజిస్టు డాక్టర్ ప్రసాద్, గౌనకాలజిస్టు డాక్టర్ శ్రవంతి, ఇతర వైద్య సిబ్బంది దంతాలు, కంటి వైద్య పరీక్షలు, గైనిక్ సంబంధిత సమస్యలు, పోషకాహారలోపాలు, రక్తం గ్రూపు విశ్లేషణ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



విద్యార్థికి కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఈ కార్యక్రమంలో వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుడ్‌షెప్పర్డ్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. తద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. యేటా విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. యేటా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్త నమూనాలు, కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్‌షెప్పర్డ్ ఆస్పత్రి డైరెక్టర్ హెన్రీభాస్కర్, వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, దంతవైద్యులు లావణ్యకుమార్‌రెడ్డి, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్, గైనకాలజిస్టు స్రవంతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యంతోనే మేధస్సు



వైద్యపరీక్షలను నిర్వహిస్తున్న దృశ్యం

పుత్తూరు: విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే విద్యార్జనలో ముందుంటారని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం కళాశాలలో పట్టణంలోని గుడ్‌షెప్పర్డ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థులకు కంటి, దంత, గైనిక్, పోషకాహార, రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గుడ్‌షెప్పర్డ్ చైర్మన్ భాస్కర్, ఎండీ ప్రవీణ్‌కుమార్, డాక్టర్లు పాల్గొన్నారు

# Govt. Degree College, PUTTUR

Road Safety Ambassador Programme (08-09-2017) NCC Students






# Govt. Degree College, PUTTUR

Disaster Management awareness programme at Bhavani Nagar, PUTTUR (14-09-2017)

NCC Students





# Govt. Degree College, PUTTUR

Swacha Bharath Programme (16-09-2017) NCC Students






# Govt. Degree College, PUTTUR

National Legal Service Day

09-11-2017






# NCC Day Awareness Programme 27/11/2017







GOVT. DEGREE & P.G COLLEGE
PUTTUR CHITTOOR DISTRICT (A.P)





GOVT. DEGREE & P.G COLLEGE
PUTTUR - CHITTOOR DISTRICT ( A.P )
NCC


GOVT. DEGREE & P.G COLLEGE






GOVT. DEGREE & P.G COLLEGE


GOVT. DEGREE & P.G COLLEGE
PUTTUR - CHITTOOR DISTRICT ( A.P )

## Govt. Degree College, PUTTUR
NCC Day awareness Programme (28-11-2017)

# దేశ సేవలో ముందుండాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద

పుత్తూరు: అవసరమైన పరిస్థితితుల్లో దేశ సేవ, రక్షణకు ముందుండాలని ఎన్‌సీసీ క్యాడెట్లకు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 69వ ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీలో శిక్షణ పొందడం వల్ల సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి అలవడుతాయన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వల్ల క్రమశిక్షణతో పాటు విద్యార్థుల్లో శారీరక, మానసిక ధృఢత్వం లభిస్తుందన్నారు. కో-ఆర్డినేటర్ బంగారుబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎన్‌సీసీలో చురుగ్గా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, డాక్టర్ బాల సుబ్రమణ్యంరెడ్డి, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

### స్వతంత్ర న్యాయవ్యవస్థ దేశం గొప్పదనం

భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన గొప్ప బహుమానం స్వతంత్ర న్యాయవ్యవస్థ అని సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద అన్నారు. సోమవారం స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వ్యవస్థల కన్నా న్యాయవ్యవస్థ గొప్పదని కితాబిచ్చారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, విధులను ఆమె ప్రస్తావించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లీలావెంకట శేషాద్రి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయపాలన్, తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

సాక్షి.



సమావేశంలో మాట్లాడుతున్న
పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద

# ఎన్‌సీసీ విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీ విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొందడంవల్ల క్రమశిక్షణ, దేశభక్తి అలవడుతుందన్నారు. దేశ విపత్తు సమయంలో ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు ఎంతో విలువైనవన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడంవల్ల క్రమశిక్షణతో పాటు, శారీరక, మానసిక ధృఢత్వం కలుగుతుందన్నారు. ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ బంగారుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాలన్నారు. ఈ సందర్భంగా జడ్జీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేష్‌బాబు, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, డాక్టర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఈనాడు.

**Blood Donation by NCC Cadets in Association with Red Cross Society**

**29/11/2017**







NATIONAL SERVICE SCHEME
" NOT ME , BUT YOU "
NSS WING
GOVT DEGREE COLLEGE


CADET CORPS


NATIONAL SERVICE SCHEME
" NOT ME , BUT YOU "
NSS WING
GOVT.DEGREE COLLEGE


NATIONAL

# Govt. Degree College, PUTTUR

Blood Donation Camp (30-11-2017)

## అన్ని దానాల్లోకన్నా రక్తదానం మిన్న



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్

**పుత్తూరు, న్యూస్‌టుడే:** అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెడీఎఫ్‌సీ బ్యాంకు సౌజన్యంతో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సమయంలో సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి విద్యార్థి రక్తదాతలుగా మారాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యులు నారాయణరెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజరు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు బంగారుబాబు, అరుణకుమారి, భాస్కర్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

## ఎస్ఆర్ఎస్‌లో రక్తదాన శిబిరం



ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**పుత్తూరు:** పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ చెప్పారు. కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్లు సుమారు 75 మంది రక్తదానం చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పుత్తూరు బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, జయశంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అరుణకుమారి, సుబ్బారెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ బంగారుబాబు, వైఆర్‌సీ కో ఆర్డినేటర్ వెంకట కృష్ణయ్య, ఆర్ఆర్‌సీ కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

# Govt. Degree College, PUTTUR

AIDs Awareness Programme (01-12-2017).






Govt. Degree College, PUTTUR
AIDs Awareness Programme
01-12-2017

# ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి




పుత్తూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**పుత్తూరు, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారానే నియంత్రణ సాధ్యమని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద పేర్కొన్నారు. పుత్తూరు ఆస్పత్రిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌పై గ్రామాల్లో విస్తృతంగా చర్చ జరగాలన్నారు. తద్వారా నియంత్రణ సాధ్యమేనన్నారు. ఎయిడ్స్ సోకిన రోగి పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలన్నారు. ప్రస్తుతం ఎయిడ్స్ మరణాలు తగ్గినట్లు తెలిపారు. ఈ విషయాన్ని చర్చించడం ద్వారానే పూర్తి స్థాయిలో నిర్మూలించవచ్చన్నారు. ముఖ్యంగా యువత ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కేకేసీ విద్యార్థులు స్థానిక ఆర్టీఎం రైల్వే గేటు నుంచి ర్యాలీ నిర్వహించారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, వేదవ్యాస, హిమజ, వివేకానంద, శేషాచల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, పుత్తూరు బాలికల జూనియర్ కళాశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్, ఎస్ఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ జయసూర్య, బాలికల కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, హిమజ కరస్పాండెంట్ నిషిధరాజు, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ సదాశివం, కేకేసీ ఛైర్మన్ కుప్పయ్య శెట్టి, ఉపాధ్యక్షుడు నరసింహ, శేషాచల డిగ్రీ కళాశాల ఛైర్మన్ సుబ్బయ్య, శేషాచల మేనేజ్‌మెంట్ స్టడీస్ ఛైర్మన్ కేఎల్ఎన్ మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద



నగరి: మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**Swacha Bharath Programme**

**College Campus Cleaning by NCC Cadets 01/12/2017**












**Govt. Degree College, PUTTUR**

Swacha Bharath Programme (01-12-2017).



చెత్తను ఊడుస్తున్న విద్యార్థులు

### ఎన్‌సీసీ విద్యార్థులు దేశసేవలో తరించాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీ విద్యార్థులు దేశసేవలో తరించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు సీటీఆర్ నత్తంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక వసతి గృహం ఆవరణలోని చెత్తా చెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# Govt. Degree College, PUTTUR

5th round of Janmabhoomi  Maavooru Programme, 2018






Govt. Degree College, PUTTUR
Vidya-Vikasam
05-01-2018



విద్యా-వికాసం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## చదువు మానసిక వికాసానికి నాంది

**పుత్తూరు, న్యూస్‌టుడే:** చదువు మానసిక వికాసానికి నాంది అని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యా-వికాసం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పక చదువుకోవాలన్నారు. తద్వారా సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే ఉన్నత చదువులు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ అరుణకుమారి, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ భాస్కర్‌రాజు, ఎన్‌సీసీ కేడెట్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

## విద్యతోనే ఉన్నతి

పుత్తూరు: విద్యతోనే ఉన్నత స్థాయి లభిస్తుందని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పీటీఆర్ నెత్తంలో విద్యా-వికాసం అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తికి గౌరవం, గుర్తింపు విద్య ద్వారా మాత్రమే లభిస్తుందని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులకు చదువు గొప్పతనంపై అవగాహన కలిగించారు. వైస్ ప్రిన్సిపల్ సురేష్, డాక్టర్ జీ.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణకుమారి, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

సాక్షి

# Govt. Degree College, PUTTUR

National Voter Day on 25-01-2018




ESTD. 1983 GOVT. DEGREE & P.G. COLLEGE - PUTTUR
భారతీయ ఎన్నికల సంఘం
జాతీయ ఓటర్ల దినోత్సవము
25 జనవరి , 2018
170, నగరి అసెంబ్లీ నియోజక వర్గము, పుత్తూరు మండలం
Diamond Jubilee Year 2011
జాతీయ ఓటర్ల దినోత్సవం
25 జనవరి

Govt. Degree College, PUTTUR

National Voter Day on 25-01-2018

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నగరి, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నగరిలో గురువారం ర్యాలీలు నిర్వహించారు. నగరి తహసీల్దార్ వెంకటరమణ, ఎంఈఓ శ్రీదేవిల ఆధ్వర్యంలో ఓంశక్తి దేవాలయం నుంచి టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. [illegible] ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామీణ మండలం [illegible] జరిగిన ఓటర్ల దినోత్సవ ర్యాలీలో ఎంపీపీ [illegible] పాల్గొని ప్రజలకు ఓటు విలువపై అవగాహన కల్పించారు. ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.అరుణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు, జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ రమాపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పుత్తూరు: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



పుత్తూరు: ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

## పుత్తూరులో..

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తహసీల్దార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హిమజ పాఠశాల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుమలరాజు, ఎంపీడీఓ నిర్మలాదేవి, మున్సిపల్ డీఈ ఎండీ రఫీ, ఎస్‌ఐ హనుమంతప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు భాస్కర్‌రాజు, హిమజ విద్యా సంస్థల ఛైర్మన్ సురేంద్రరాజు, ప్రిన్సిపల్ లోకనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు 26.1.2018


సాక్షి

5 పుత్తూరు | శుక్రవారం | జనవరి | 26 | 2018


# ఓటు మన ఆయుధం



పుత్తూరు: ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



పుత్తూరు:ఎన్‌ఆర్‌ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ